క్లుప్తంగా

విధుల్లోకి 18 మంది ఎంటీఎస్ టీచర్లు

ఇచ్ఛాపురం రూరల్: మండలంలో వివిధ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల్లోకి సోమవారం 18 మంది మినిమమ్ టైమ్ స్కేల్ (ఎంటీఎస్) టీచర్లు విధుల్లోకి చేరారు. ఆదివారం జిల్లా కేంద్రంలో బదిలీ కౌన్సెలింగ్ పూర్తయిన నేపథ్యంలో వీరంతా ఇచ్ఛాపురం మండలానికి బదిలీపై వచ్చారు. స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో జాయినింగ్ ఆర్డర్లను మండల విద్యాశాఖాధికారి కురమాన అప్పారావుకు అందజేసి తమకు కేటాయించిన పాఠశాలల్లో విధుల్లోకి చేరారు. మండలంలో 52 మంది ఉపాధ్యాయ ఖాళీలుగా ఉండగా 18 పోస్టులు భర్తీ అయ్యాయని, మిగతా పోస్టుల్లో కొత్త డీఎస్సీలో ఎంపికైన వారిచే భర్తీ చేయడం జరుగుతుందని ఎంఈవో తెలిపారు.

ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందజేత

కంచిలి: వివిధ మండలాల నుంచి బదిలీపై కంచిలి వచ్చిన 65 మంది ఉపాధ్యాయులకు ఎంఈవో ఎస్.శివరాంప్రసాద్ నియామక పత్రాలను సోమవారం అందజేశారు. మండలానికి విచ్చేసిన ఉపాధ్యాయుల్లో 31 మంది రెగ్యులర్, 34 మంది ఎంటీఎస్ ఉపాధ్యాయులు ఉన్నారు. వీరిలో క్లస్టర్ టీచర్లుగా 11 మంది నియమితులయ్యారని ఎంఈవో తెలిపారు.

అవకాశాలను అందిపుచ్చుకోవాలి

ఇచ్ఛాపురం రూరల్: ఉపాధి అవకాశాలను యువకులు అందిపుచ్చుకోవాలని ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. ఎం.తోటూరు ఆదిత్యా డిగ్రీ కళాశాల ఆవరణలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాను ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా 17 ప్రైవేటు సంస్థల ప్రతినిధులు 832 మందికి ఇంటర్వ్యూ నిర్వహించి 281 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయికుమార్, కళాశాల ప్రతినిధులు ఎం.రాజేంద్రప్రసాద్, శమ్మల్ల వెంకటరమణ, జె.శేఖర్ పాల్గొన్నారు.

బీజామృతం తయారీపై అవగాహన

కవిటి: ప్రకృతి వ్యవసాయ విధానంలో ద్రవ బీజామృతం వినియోగంతో విత్తనశుద్ధిలో వినియోగించడం ద్వారా చీడపీడలు లేని నాణ్యమైన దిగుబడులుసాధించవచ్చని శిక్షకుడు తులసయ్య అన్నారు. శిలగాం, గొర్లెపాడుల గ్రామాల్లో బీజాం తయారీపై రైతులకు సోమవారం అవగాహన కల్పించారు.

మున్సిపల్ కార్మికుల నిరసన

కాశీబుగ్గ: తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కార్మికులు కోరారు. ఈ మేరకు స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం నిరసన ప్రదర్శన చేశారు. సమస్యలు పరిష్కారం కాకపోవతే ఈ నెల 26వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తామని కార్మికులు హెచ్చరించారు. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కార్మిక సంఘ అధ్యక్షులు సీహెచ్ మురగన్, కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి ఎస్ బలరాం, సీఐటీయూ కార్యదర్శి నెయ్యిల గణపతి, నాయకులు మోహన్, రవి, వెంకట్, శంకర్, రమేష్, తిరుపతి, ప్రకాష్, శకుంతల, గురువారి, ఉష పాల్గొన్నారు.

జంగిల్ క్లియరెన్స్ చేపట్టాలని వినతి

కవిటి: మండలంలోని జగతి హనుమాన్ జంక్షన్ నుంచి కొత్తపుట్టుగ మీదుగా శిలగాం జంక్షన్ జాతీయ రహదారి వరకు ఉన్న ప్రధాన రోడ్డు మార్గంలో ప్రమాదకరంగా మారిన జంగిల్ క్లియరెన్స్ తక్షణమే చేపట్టాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు కోరారు. ఈ మేరకు సోమవారం శ్రీకాకుళం జెడ్పీ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌సెల్‌లో డీఆర్వో వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. దట్టంగా పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని.. సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

మూతపడిన నేత్ర పరీక్ష కేంద్రం!



- ఏడాదిగా తెరుచుకోని వైనం
- అవస్థలు పడుతున్న రోగులు
- తప్పనిసరి పరిస్థితిలో ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయిస్తున్న వైనం

ఇచ్ఛాపురం టౌన్:

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వైద్య రంగం నిర్వీర్యమైపోయిందనే విమర్శలు వస్తున్నాయి. సర్కార్ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందని పరిస్థితి నెలకుంది. దీనికి ఇచ్ఛాపురం పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో నేత్ర పరీక్ష కేంద్రం ఏడాదిగా తెరవకపోవడాన్ని ఉదాహరణగా చెప్పవచ్చు. ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్న సమయంలో ఇక్కడ ఐ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీంతో ఇచ్ఛాపురం మున్సిపాలిటీతోపాటు ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, సోంపేట మండలాల ప్రజలకు అందుబాటులో ఉండేది. నేత్ర సంబంధమైన సమస్యలు తలెత్తితే ఐ కేంద్రానికి వచ్చి వైద్య సేవలు పొందేవారు. వైద్యులు నేత్ర పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు, కంటి అద్దాలను అందజేసేవారు. అలాగే ప్రతీ ఆరు నెలలకు నేత్ర వైద్య శిబిరాలను సైతం గ్రామాల్లో ఏర్పాటు చేసేవారు. అయితే నేత్ర వైద్య సేవలు 2024 సెప్టెంబర్ 16వ తేదీ నుంచి నిలిచిపోయాయి. ఫలితంగా అప్పటి నుంచి రోజూ చాలామంది వృద్ధులు, పేదలు ఆస్పత్రికి వచ్చి నేత్ర పరీక్ష కేంద్రంలో సేవలు అందకపోవడంతో ఉసూరుమంటూ వెనుదిరిగి ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. దీంతో సమయంతోపాటు డబ్బులు కూడా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన వైద్యాధికారులు దృష్టిసారించి నేత్ర పరీక్ష కేంద్రం ద్వారా సేవలు పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.



ఇచ్ఛాపురంలోని ప్రభుత్వ సామాజిక ఆస్పత్రి



తలుపులు మూసి ఉన్న ఐ కేంద్రం

నేత్ర పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించాలి



ప్రభుత్వ ఆస్పత్రిలో నేత్ర పరీక్ష కేంద్రం లేకపోవడంతో ప్రజలు చాలామంది ఇబ్బంది పడుతున్నారు. ఏడాది క్రితం వరకూ సామాజిక ఆస్పత్రిలోని ఐ కేంద్రానికి వెళ్లి తరచూ కంటి పరీక్షలను చేయించుకునే వాళ్లం. ఇప్పుడు మూసివేయడంతో ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లి డబ్బులను నష్టపోతున్నారు. పేదలకు మేలు చేసేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

– కె.భాను, దానంపేట, ఇచ్ఛాపురం

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం



ఇచ్ఛాపురం ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలోని నేత్ర పరీక్ష కేంద్రం ద్వారా సేవలు పునరుద్ధరించాలని జిల్లా ఉన్నతాధికారులకు విన్నవించాం. స్థానికంగా నేత్ర పరీక్ష కేంద్రం లేక ప్రజలు పడుతున్న సమస్యలను సైతం తెలియజేశాం. ప్రజాప్రతినిధుల దృష్టికి కూడా సమస్యను తీసుకెళ్లాం.

– డాక్టర్ దేవేంద్రరెడ్డి, సామాజిక ఆస్పత్రి వైద్యాధికారి, ఇచ్ఛాపురం

నేత్ర వైద్య సేవలు అవసరం



ప్రతిఒక్కరికీ నేత్రాలు ఎంతో అవసరం. అందుకే సర్వేంద్రియానాం నైనం ప్రధానం అంటారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్ఛాపురం సామాజిక ఆస్పత్రిలో ఐ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఏడాది క్రితం వరకూ సక్రమంగా సేవలు అందేవి. కూటమి ప్రభుత్వ వచ్చిన తరువాత సేవలను నిలిపివేసింది. దీంతో ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. ప్రజల మేలుకోరి నేత్ర పరీక్ష కేంద్రాన్ని తక్షణమే ప్రారంభించాలి.

– బి.జగన్, 9వ వార్డు కౌన్సిలర్, ఇచ్ఛాపురం

మున్సిపల్ కార్మికుల సమ్మె నోటీసు

ఇచ్ఛాపురం: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు సమ్మెకు సన్నద్ధమవుతున్నారు. ఇందులో భాగంగా జూలై రెండో తేదీన రాష్ట్ర వ్యాప్తంగా చేయనున్న మహాధర్నా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్‌కి స్థానిక మున్సిపల్ కార్మికులు సోమవారం సమ్మె నోటీసును అందజేశారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి ఎన్.బలరామ్ ఆధ్వర్యంలో కార్మికులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సమస్యలపై చర్చించారు. విజయవాడలో జరగనున్న మహాధర్నా కార్యక్రమం ద్వారా ప్రభుత్వం దృష్టికి కార్మికుల సమస్యలను తీసుకెళ్లి సాధించుకోవాలన్నారు. కార్మికులందరూ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్మిక సంఘం ప్రతినిధులు రమేష్ పట్నాయక్ పాల్గొన్నారు.



కమిషనర్ రమేష్‌కి వినతిపత్రం అందజేస్తున్న మున్సిపల్ కార్మికులు

పూర్వ విద్యార్థుల ఔదార్యం



విద్యాభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా పూర్వవిద్యార్థులు చూపుతున్న ఔదార్యం ప్రశంసనీయమైనదని కవిటి మండలం బొరివంక జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం సనపల రామకృష్ణ అన్నారు. 2003–04 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన బల్లెడ దిలీప్ రూ. 12 వేలు విలువైన పోడియంను పాఠశాలకు వితరణగా సమవారం అందించగా.. అదే బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులంతా సమీకరించిన రూ.15 వేల నిధులతో ఫంక్షన్ అలంకరణ టెన్ట్‌ను కొనుగోలు చేసి తాము చదువుకున్న బడికి వితరణగా అందించినట్టు హెచ్ఎం రామకృష్ణ తెలిపారు. –కవిటి

ఉద్యోగ భద్రత కల్పించాలి



ఆర్టీసీలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం టెక్కలి డిపో ఎదురుగా ధర్నా నిర్వహించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల పేరుతో కాంట్రాక్టర్ల దోపిడీ అరికట్టాలని, యాజమాన్యమే ప్రతినెల జీతాలు చెల్లించాలని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను ఆప్కాస్‌లోకి చేర్చాలని డిమాండ్‌చేస్తూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో పి.రాజా, డి.కృష్ణ, బి.శ్రీను, శంకర్, పి.కృష్ణ. రాజేష్, లక్ష్మి పాల్గొన్నారు. –టెక్కలి

సాగునీటి పన్ను వసూళ్లపై సమీక్ష



సాగునీటి పన్నులు వసూళ్లపై నిర్లక్ష్యం చేయొద్దని కంచిలి తహసీల్దార్ ఎన్.రమేష్‌కుమార్ వీఆర్వోలను ఆదేశించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలతో రెవెన్యూ అంశాలపై సమీక్షా సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాగునీటి పన్ను వసూళ్లతోపాటు సీసీఆర్సీ, 22(ఎ) భూములపై, మిగతా రెవెన్యూ అంశాలపై చర్చించారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ డి.సంతోష్‌కుమార్ ఉన్నారు. –కంచిలి

వాటర్ ప్యూరిఫైయర్ వితరణ

వజ్రపుకొత్తూరు: విద్యాబుద్ధులు నేర్చుకుని, ప్రయోజకులుగా సమాజంలో ఉన్నత స్థానంలో నిలిపిన విద్యా సంస్థకు పూర్వ విద్యార్థులు రూ. 51 వేలు విలువ చేసే మిరల్ వాటర్ ప్యూరిఫైయర్‌ను వితరణగా అందించారు. పూండి–గోవిందపురంలోని పూర్వ విద్యార్థులు అందించిన ప్యూరి ఫైయర్‌ను వివేకానంద విద్యా సంస్థల్లో కరస్పాండెంట్ పేరాడ సోమేశ్వరరావు చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. స్థానిక పాఠశాలలో 2000–01లో విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు పల్మనాలజిస్ట్ డాక్టర్ గుంట రాజశేఖర్ ఆధ్వర్యంలో రోజుకు 100 లీటర్లు శుద్ధి చేసే వాటర్ ప్యూరిఫైయర్‌ను అందించి పాఠశాలకు తమవంత సహకరించారు. పాఠశాల నుంచి ఎక్కువ మంది విద్యార్థులను ఉన్నతులుగా, సమాజ నిర్దేశకులుగా తయారయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని పూర్వ విద్యార్థులు అభిప్రాయం వ్యక్తం చేసారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డి.వనజనాభం, రాజేశ్వరరావు, పురుషోత్తం, పూర్వ విద్యార్థులు కణితి హేమంత్, గొరకల శరత్‌కుమార్, కవిటి మూర్తి, రమేష్ పాల్గొన్నారు.



వాటర్ ప్యూరిఫైయర్‌ను ప్రారంభిస్తున్న కరస్పాండెంట్ సోమేశ్వరరావు

శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు

టెక్కలి: దేశ సమైక్యత, సమగ్రత కోసం ప్రాణాలర్పించిన జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ అని బీజేపీ నియోజకవర్గ కోకన్వీనర్ ఎన్.లక్ష్మీనారాయణరావు అన్నారు. బలిదాన దివాస్ కార్యక్రమంలో భాగంగా సోమవారం టెక్కలిలో నిర్వహించిన కార్యక్రమంలో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన త్యాగాలను గుర్తు చేశారు. జె.రామ్‌జీ, బి.నరేంద్ర చక్రవర్తి, జి.మీనాకుమార్, ఎన్.రాజారావు, ఎస్.శ్రీను, జె.పరమేశ్వర్ పాల్గొన్నారు.

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలో బలిదాన దివాస్‌లో భాగంగా జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీకి బీజేపీ నాయకులు నివాళులర్పించారు. బీజేపీ జిల్లా కార్యదర్శి పాలవలస వైకుంఠరావు, పలాస కన్వీనర్ రామానంద స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు కొర్రాయి బాలక్రిష్ణ యాదవ్, లక్కోజి ధర్మారావు పాల్గొన్నారు..



టెక్కలి: శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ కార్యకర్తలు

30 లీటర్ల సారాతో వ్యక్తి అరెస్ట్

కంచిలి: అరవసరియాపల్లి గ్రామంలో ధర్మాన ఆదయ్య అనే వ్యక్తి నుంచి 300 నాటుసారా ప్యాకెట్లను (30 లీటర్లు) ఒడిశా నుంచి తీసుకొస్తుండగా సోంపేట ఎక్సైజ్ సీఐ జి.వి.రమణ, మిగతా సిబ్బంది సోమవారం పట్టుకున్నారు. నిందితునిపై కేసు నమోదుచేసి, నాటుసారా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడ్ని సోంపేట మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా 14 రోజులు రిమాండ్ విధించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై గురుమూర్తి పాల్గొన్నారు.

ఐటీఐలో మిగుల సీట్లు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

కాశీబుగ్గ: డాక్టర్ కణితీస్ ప్రభుత్వ ఐటీఐలో మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ పైల జవహర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత ఉన్నవారు జూలై 15వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్నవారు జూలై 17వ తేదీన నిర్వహించే కౌన్సెలింగ్‌కు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు కళాశాల పని వేళలో సంప్రదించాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సోంపేట: మండలంలోని కొర్లాం 33/11 కేవీ సబ్ స్టేషన్, బుసాబద్ర 33/11 కేవీ సబ్‌స్టేషన్లో మరమ్మతులు చేపడుతున్న కారణంగా మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని పలాస ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.యజ్ఞేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొర్లాం స్టేషన్ పరిధిలోని కొర్లాం, బారువ, పాలవలస, మామిడిపల్లి, తురకశాసనాం, గొల్లూరు, బేసిరామచంద్రాపురం, కర్తలిపాలెం, సిరిమామిడి, ఎర్రముక్కాం, పంచాయతీల పరిధిలో.. అలాగే బుసాబద్ర సబ్ స్టేషన్ పరిధిలోని సుంకిడి, ఎం.జి.పురం, పంచాయతీల పరిధిలోని గ్రామాలకు మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరాను నిలిపి వేస్తామని.. వినియోగదారులు సహకరించాలని కోరారు.

బాడీబిల్డింగ్ పోటీలో అవినాష్ ప్రతిభ

మందస: హరిపురం గ్రామానికి చెందిన కొండ అవినాష్ నెల్లూరు జిల్లా కావలిలో ఇటీవల జరిగిన మిస్టర్ ఆంధ్ర బాడిబిల్డింగ్ పోటీల్లో సత్తాచాటారు. మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకంతోపాటు ప్రత్యేక బహుమతిని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఏ–1 ఫిట్‌నెష్ జిమ్ కోచ్ శివ మహరణ, కోట శ్రీకాంత్ తదితరులు అవినాష్‌ను అభినందించారు.

ట్రిపుల్ ఐటీకి పలువురు ఎంపిక



గుళ్ల స్రవంతి



బైపల్లి శిరీష



రాజేశ్వరి పాణిగ్రాహి



భారతీనాయక్



ధర్మవరపు నందిని

సోంపేట: ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పలువురు విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన ట్రిపుల్ ఐటీలకు ఎంపకయ్యారు. ఇస్కలపాలెం ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికై సత్తా చాటారు. సోమవారం విడుదలైన ఫలితాల్లో గుళ్ల స్రవంతి నూజివీడు క్యాంపస్‌కు, బైపల్లి శిరీష శ్రీకాకుళం క్యాంపస్‌కు ఎంపికయ్యారు. నిరుపేద కుటుంబాలకు చెందిన వీరు ఉన్నత ప్రతిభ కనబర్చడంతో గ్రామస్తులు, ఉపాధ్యాయులు విద్యార్థినులకు అభినందించారు.

కాశీబుగ్గ: పలాస మండలం బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు త్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. నూజువీడు క్యాంపస్‌కు జోగ నిరూష్, చింతాడ హర్షిత, పైల బాలక్రిష్ణ, శ్రీకాకుళం క్యాంపస్‌కు బొల్ల హేమలత, సీమ ప్రణతి, ఆర్‌కే వ్యాలీ, సప్పటి ప్రణీత్ ఎంపికైనట్లు ఆంగ్ల ఉపాధ్యాయులు ఆసపాన మధుబాబు తెలిపారు.

పలాస : పలాస మండలం రెంటికోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన రాజేశ్వరి పాణిగ్రాహి, భారతినాయక్‌లు ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. శ్రీకాకుళం క్యాంపస్‌కు ఎంపికైన వీరిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

టెక్కలి: టెక్కలి బాలికోన్నత పాఠశాలలో చదివిన ధర్మవరపు నందిని శ్రీకాకుళం క్యాంపస్‌కు ఎంపికైంది. కుటుంబ సభ్యులతో పాటు పాఠశాల సిబ్బంది అభినందించారు.

కంచిలి: మండలంలో పదో తరగతి పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించిన 11 మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ఎంఈవో–1 ఎస్.శివరాంప్రసాద్ తెలిపారు. కంచిలి జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి జయశ్రీ చౌదరి, తేజశ్విని, మేఘన, కావ్య, డీజీపురం జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి బపున్ ప్రధాన్, జున్నురు గాయత్రి, ఇదం శెట్టి హారిక, అభిజిత్ నాయక్, ముండ్ల జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి పూజా బెహరా, జ్యోతి బెహరాలు, మఠం సరియాపల్లి ఏపీ మోడల్ స్కూల్ నుంచి శ్రీధర్ పాత్రోలు ఎంపికయ్యారన్నారు.

'యువత పోరు'కు ఉత్సాహంగా..

- శ్రీకాకుళం తరలివెళ్లిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు



టెక్కలి నుంచి తిలక్ తో పాటు బయలుదేరిన విద్యార్థి, యువజన విభాగం ప్రతినిధులు

టెక్కలి: కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా విద్యార్థులు, నిరుద్యోగ యువతకు చేసిన మోసాలపై సోమవారం జిల్లా కేంద్రంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన యువత పోరు కార్యక్రమానికి టెక్కలి నియోజకవర్గం నాయకులు ఉత్సాహంగా తరలివెళ్లారు. నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ ఆధ్వర్యంలో సంతబొమ్మాళి జెడ్పీటీసీ సభ్యుడు పి.వసంత్‌రెడ్డి, యువజ విభాగం రాష్ట్ర కార్యదర్శి వై.చక్రవర్తి, విద్యార్థి, యువజన విభాగాల ప్రతినిధులు చిన్ని జోగారావు, ఎ.రాహుల్, ఆర్.మురళీరెడ్డి, బి.కార్తీక్, ఆర్.జయమోహన్, డి.నీలకంఠం, జె.లక్ష్మణ్‌రెడ్డి, కె.జీవన్, ఆర్.దిల్లేశ్వరరావు, కె.గిరి, కె.శేషగిరి, కె.నారాయణమూర్తి, జె.జయరాం, బి.గున్నయ్య, బి.రాజేష్, బి.ఉదయ్, నరేష్ పాల్గొన్నారు.

పలాస నుంచి..



కాశీబుగ్గ: యువత పోరుకు తరలివెళ్తున్న పలాస నియోజకవర్గ నాయకులు

కాశీబుగ్గ/వజ్రపుకొత్తూరు: జిల్లా కేంద్రంలో నిర్వహించిన యువత పోరు కార్యక్రమానికి పలాస నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, యువత తరలివెళ్లారు. మాజీ మంత్రి, పార్టీ రాష్ట్ర డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో మందస, పలాస, వజ్రపుకొత్తూరు మండలాలతో పాటు, పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ నుంచి పార్టీ శ్రేణులు హుషారుగా తరలి వెళ్లారు. వజ్రపుకొత్తూరు మండలానికి చెందిన పార్టీ జిల్లా కార్యదర్శి దువ్వాడ మధుకేశవరావు, జిల్లా పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, యువజన విభాగం కార్యదర్శి కర్ని శ్రీను, మండల పార్టీ అధ్యక్షుడు తిర్రి రాజారావు, డి.బాలరాజు, ఐరోతు హేమంత్‌రాజు, గొరకల విశ్వానాథం, దున్న తిరుపతిరావు, కె.గోపి, పలాస ఎంపీపీ డొక్కరి దానయ్య, ఉంగ సాయిప్రవీణ, ఉప్పరపల్లి నీలవేణి, జెడ్పీటీసీ సభ్యుడు మజ్జ ధనరాజు, నవర చంద్రవతి, మున్సిపల్ వైస్ చైర్మన్ బోర కృష్ణారావు, పట్టణ అధ్యక్షులు శిష్టు గోపి, నాయకులు బత్తిని లక్ష్మణరావు, సార రవికుమార్, తిర్రి రాజారావు, దువ్వాడ రవి, కొర్ల సంతు, బమ్మిడి సంతోష్, కొర్రాయి గోపి, దువ్వాడ మధుకేశవరావు, శంకర్‌పండా, రమణ, బమ్మిడి దుర్యోధనరావు, బత్తిని హేమేశ్వరరావు, గున్న హరి, మూడు మండల పార్టీల అధ్యక్షులు, ముఖ్యనాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



సోంపేట: యువత పోరుకు వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్ తదితరులు

ఇచ్ఛాపురం నుంచి..



సోంపేట: కొర్లాం జాతీయ రహదారి వద్ద జెండా ఊపి పోరుబాటకు బయల్దేరుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ, ఎమ్మెల్సీ రామారావు, పార్టీ శ్రేణులు

సోంపేట/ఇచ్ఛాపురం రూరల్: యువత పోరు కార్యక్రమానికి ఇచ్ఛాపురం నియోజకవర్గం నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులు తరలి వెళ్లారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, నియోజకవర్గ ఇన్‌చార్జి పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ ఆధ్వర్యంలో కొర్లాం జాతీయ రహదారి వద్దకు నాలుగు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, యువత అధిక సంఖ్యలో చేరుకున్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ రామారావు పార్టీ జెండా ఊపి పోరుబాటకు బయల్దేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోసం చేశారన్నారు. శ్రీకాకుళం తరలివెళ్లిన వారిలో ఇచ్ఛాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతి దివ్య, సోంపేట, కంచిలి, ఇచ్ఛాపురం ఎంపీపీలు డాక్టర్ నిమ్మన దాస్, పైల దేవదాస్‌రెడ్డి, బోర పుష్ప, ఇచ్ఛాపురం జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, కవిటి, సోంపేట, ఇచ్ఛాపురం మండలాల పార్టీ అధ్యక్షులు కడియాల ప్రకాష్, శిలగాన భాస్కరరావు, పాతిర్ల రాజశేఖర్ రెడ్డి, నాయకులు తడక జోగారావు, ఇప్పిలి కృష్ణారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ బతకల మోహనరావు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రాంపత్ని చిట్టిబాబు, నియోజకవర్గ యువజన సంఘ విభాగ అధ్యక్షులు నర్తు ప్రేమ్‌కుమార్, జిల్లా సెక్రటరీ బుద్దాన శ్రీకృష్ణ, కవిటి వైస్ ఎంపీపీ కర్రి గోపయ్య, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, జేసీఎస్ అధ్యక్షులు జల్లు యుగంధర్, పిన్నింటి జయరాం, రైతు విభాగం అధ్యక్షులు నీలాపు చంద్రయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ నీలయ్య, మేధావులు విభాగం అధ్యక్షులు బర్ల నాగభూషణరావు, మున్సిపాలిటీ వింగ్ అధ్యక్షులు కాళ్ల సత్యం, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు రౌతు విశ్వనాథం, సీడాప్ మాజీ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, గుమ్మడి రాందాస్, దుర్గాసి ధర్మారావు, పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు ఉన్నారు.